# బడి పిల్లల భద్రత, రక్షణ

## SAFETY AND SECURITY OF SCHOOL CHILDREN


### రచయిత

ఆరాధన కావూరి, ప్రధానోపాధ్యాయురాలు,

GGHS, ఓల్డ్ తాండూరు,

వికారాబాద్ జిల్లా.

### అనువాదం

వి. నీరజ, ఎస్.జి.టి.

జి.పి.ఎస్. సెయింట్ పీటర్స్, హైదరాబాద్.

### ఎడిటింగ్

డా. ఎస్. సురేష్ బాబు, కన్సల్టెంట్, స్కూల్ లీడర్షిప్ అకాడమీ,

ఎస్.సి.ఇ.ఆర్.టి., తెలంగాణ,

హైదరాబాద్.


2022-23


స్కూల్ లీడర్షిప్ అకాడమీ

ఎస్.సి.ఇ.ఆర్.టి., తెలంగాణ, హైదరాబాద్.

నేషనల్ సెంటర్ ఫర్ స్కూల్ లీడర్షిప్,

ఎన్.ఐ.ఇ.పి.ఎ. (NCSL-NIEPA), న్యూఢిల్లీ.

## అభ్యసన అంశాలు


1. పరిచయం
2. భౌతిక భద్రత, రక్షణ
3. వ్యక్తిగత భద్రత, రక్షణ
4. భావోద్వేగ భద్రత, రక్షణ
5. సామాజిక భద్రత, రక్షణ
6. సైబర్ భద్రత, రక్షణ

**“మా తరగతిగదులు పిల్లలకు, ఉపాధ్యాయులకు సురక్షితమైన ప్రదేశాలను తల్లిదండ్రులు, విద్యార్థులు విశ్వసించడానికి అర్హులు.”**

## పరిచయం

ప్రతిభావంతమైన బోధన, అభ్యాసానికి సురక్షితమైన వాతావరణం ఆవశ్యకత తప్పనిసరి. పాఠశాలలోని ప్రతి సభ్యుడు భద్రత, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, సంఘం పెద్దల సమిష్టి బాధ్యత. పిల్లలు ఎదగడానికి, అభివృద్ధి చెందడానికి ఆరోగ్యకరమైన సహాయకర వాతావరణ అవసరం. పిల్లలు గౌరవంగా జీవించడానికి సురక్షితమైన, ఎదుగుదలకు అభివృద్ధికి అనుకూలమైన వాతావరణంలో విద్య పొందడానికి రాజ్యాంగం వారికి ప్రాథమిక హక్కులు ఇచ్చింది. పాఠశాల భద్రతతో పిల్లల భావోద్వేగ భద్రత, భౌతిక భద్రత ప్రత్యక్షంగా ముడిపడి ఉన్నాయి. పిల్లలను హింస, బెదిరింపులు, వేధింపులు, సైబర్ నేరం, మాదకద్రవ్యాల దుర్వినియోగం నుండి సురక్షితంగా ఉంచడం పాఠశాల భద్రతలో భాగం. పాఠశాల భద్రత, రక్షణ ప్రాథమిక లక్ష్యం పిల్లల హాజరు శాతాన్ని మెరుగుపరచడం, వారి విద్యా విషయక విజయాలతో ముడిపడి ఉంది. అదే సమయంలో శారీరక, మానసిక వేధింపులకు గురైన విద్యార్థులు తక్కువ హాజరు కావడం, చదువులో విఫలం కావడం, పాఠశాల మానేసే ప్రమాదం ఉంది.

పాఠశాలను సురక్షితంగా ఉంచడం వలన పిల్లలు సామాజిక సృజనాత్మకత అభ్యసనాన్ని ఒక ప్రోత్సాహపూరితమైన వాతావరణంలో కొనసాగించగలరు. పిల్లల మౌలిక అవసరాలు తీరనప్పుడు వారు బడిలో అసౌకర్యానికి గురవుతారు. బడికి రావడం మానేయవచ్చు కూడా. లేదంటే వారు రోజంతా ప్రశాంతంగా ఉండలేకపోవచ్చు. పాఠశాల భద్రతను ప్రోత్సహించడం వల్ల చిన్నారులకు తాము శోధించి, అభ్యసించి, ఎదిగేందుకు ఒక అవకాశం లభిస్తుంది. ప్రతి విద్యార్థి పాఠశాల ఆవరణ (క్యాంపస్)లో సురక్షితంగా ఉన్నాడని నిర్ధారించుకోవడం భాగస్వాములందరికీ ఎంతో ముఖ్యం.



## ఈ మాడ్యూల్ అధ్యయనం యొక్క అవసరం

అందరు విద్యార్థులు, అధ్యాపకులకు సురక్షితమైన, అభ్యసనకు మరియు విజయాలు సాధించడానికి అనుకూలమైన పాఠశాలలకు వెళ్లే హక్కు ఉంది. అయినప్పటికీ విద్యార్థులపై, తల్లిదండ్రులపై, అధ్యాపకులపై, సంఘంపై హానికరమైన దీర్ఘకాలంగా ప్రభావాలు చూపే సంఘటనలను పాఠశాలలు తరచూ ఎదుర్కొంటున్నాయి. పాఠశాల భద్రత స్పష్టమైన పరిష్కారం లేని బహుముఖ సమస్యగా సమాజంలో మిగిలి ఉంది. పాఠశాల భద్రత సమస్యను పరిష్కరించే దిశగా జరిగే అన్ని ప్రయత్నాలు స్థానికంగా నిర్ణయించబడాలి. అందుకు అందరి సహకారం ఉండాలి. ముఖ్యంగా విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకుల నుండి అభిప్రాయాలను సేకరించాలి. పిల్లల భౌతిక, మానసిక భద్రతను నిర్ణయించే వివిధ అంశాలను పరిగణలోనికి తీసుకోవాలి.

## భద్రత నిర్వచనం

'భద్రత' అంటే దుర్ఘటన నుండి, ప్రమాదాల నుండి, గాయాల నుండి రక్షణ. భద్రత ప్రజల ఆరోగ్యానికి, క్షేమానికి, కార్యకలాపాలకు సంబంధించింది.

## రక్షణ నిర్వచనం

హానికరమైన, నేరపూరితమైన ఘటనల నుండి కాపాడబడడమే రక్షణ.

భద్రత, రక్షణల మధ్య వ్యత్యాసం

| భద్రత | రక్షణ |
|---|---|
| ప్రమాదవశాత్తు జరిగే సంఘటనలు, నష్టాలు నుండి రక్షింపబడడం. | ఉద్దేశపూర్వకమైన బెదిరింపులు, నష్టాలు, సంఘటనల నుండి రక్షింపబడడం. |
| ప్రమాదాలు, గాయాల నుండి కాపాడబడి స్థితి. | ప్రమాదం, భయం నుండి స్వేచ్ఛ పొందే స్థితి. |
| అనుకోకుండా ప్రమాదవశాత్తు జరిగే సంఘటనలు | ఉద్దేశపూర్వకంగా ప్రణాళికతో జరిగే దుస్సంఘటనలు. |
| భద్రత మనుషుల ప్రాణాలను, ఆరోగ్యాన్ని కాపాడుతుంది. | రక్షణ నేరాల నుండి కాపాడబడుతుంది. |
| వాతావరణం తోడైన మానవ ప్రవర్తనే అసురక్షితమైన ఘటనలకు కారణం. | ఒక వ్యక్తి లేదా గుంపు ఉద్దేశం మేరకు దుస్సంఘటనకు కారణం. |
| భద్రతా వైఫల్యం వల్ల జరిగే సంఘుతనలు చాలా అరుదుగా హానికరం. కానీ ఇవి కూడా నేరాలే, | రక్షణపరమైన సంఘటనలు ప్రధానంగా హానికరం, నేరపూరితం (గూఢచర్యం, |

| భద్రత | రక్షణ |
|---|---|
| ఎందుకంటే ఇవి నిబంధనలను అతిక్రమించడం వలన జరుగుతాయి. | దొంగతనం, తీవ్రవాదం). |
| సంఘటనలు, ప్రమాదాలు, నిర్లక్ష్యం వలన కలిగే గాయం లేదా ప్రాణ నష్టం నుండి ప్రజలను మరియు ఆస్తులను కాపాడడానికి భద్రతా చర్యలు సృష్టించబడతాయి. | ఉద్దేశపూర్వకంగా చేసే పనుల వలన ప్రాణ నష్టం, ఆస్తి నష్టం, గాయాల నుండి రక్షణ కొరకు సృష్టించబడ్డాయి. |

### జవాబులు రాద్దాం

కింద ఇచ్చిన ప్రశ్నావళితో మన జ్ఞానాన్ని పరీక్షించుకుందాం.

1. పాఠశాల పిల్లల భద్రత, రక్షణకు ఎవరు భద్రత వహిస్తారని మీరు అనుకుంటున్నారు?
2. భావోద్వేగ అభద్రత పిల్లల చదువును ఏ విధంగా ప్రభావితం చేస్తుంది?
3. పిల్లల చదువుపై సోషల్ మీడియా ఎలా చూపుతుంది?
4. పిల్లలకు వారి వ్యక్తిత్వ భద్రత, రక్షణల గురించి శ్రద్ధ తీసుకోవడానికి వారికి ఎలాంటి సాధికారతనివ్వాలి?
5. పాఠశాల పిల్లల భద్రత, రక్షణ గురించి ఎలాంటి చర్యలు తీసుకోవచ్చు?

## విభాగం 1

"అవును. సురక్షితమైన, భద్రతమైన సాధన వాతావరణంలో జరిగే అభ్యసనం బలోపేతం అవుతుంది, పటిష్టమవుతుంది."

**శీర్షిక:** భౌతిక భద్రత, రక్షణ.

**అభ్యసన లక్ష్యం:** భౌతిక భద్రత, రక్షణ ఎంత ముఖ్యమైనవో, వివిధ పరిస్థితులలో పిల్లలు రక్షించడానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలో అభ్యాసకులు అర్థం చేసుకుంటారు.

**కీలక పదాలు:**

భౌతిక భద్రత, రక్షణ, పాఠశాల ప్రాంగణం, మౌలిక సదుపాయాలు.

**పరిచయం:**

పిల్లల భౌతిక భద్రత, రక్షణ మౌలిక సదుపాయాలైన పాఠశాల భవనం, తరగతిగదులు, ప్రాంగణం, పాఠశాల పరిసరాలు, ఆటస్థలం, ప్రయోగశాల, మధ్యాహ్న భోజనం, వంటగది షెడ్డు, తాగునీరు, ప్రహారీ గోడ, గేట్లు వంటి వాటిలో రక్షణ గురించి నొక్కి చెబుతుంది.

**ప్రధాన అంశాలు:** పిల్లల భౌతిక భద్రత, రక్షణను కింది విధంగా అర్థం చేసుకోవచ్చు.

**పాఠశాల భవనం:** రెగ్యులేటరీ అధికారులు పాఠశాల భవనం విద్యార్థులు ఉండడానికి సురక్షితమైనదని దృవీకరించాలి. పాఠశాల భవనాలు ఇటుక/ రాతితో, ఆర్.సి.సి. పైకప్పుతో 'ఏ' శ్రేణికి చెందిన నిర్మాణంతో ఉండాలి. ఆర్.సి.సి. పైకప్పును అందించలేని చోట అగ్నిని, వేడిని తట్టుకోగలిగే పదార్థాలను/ సామాగ్రి వాడాలి.

**విజువల్ సెక్యూరిటీ:** పాఠశాల ఆవరణలోని వ్యూహాత్మక ప్రదేశాలలో సిసి టీవీ కెమెరాలను అమర్చడం వలన పాఠశాలలో పిల్లల రోజువారీ కార్యకలాపాలను రికార్డ్ చేయవచ్చు, పర్యవేక్షించుకోవచ్చు. ఇందువలన పాఠశాల నిరంతరం అప్రమత్తంగా ఉండి పిల్లలపై జరిగే శారీరక, భౌతిక వేధింపులను గుర్తిస్తుంది.

**తరగతిగదులు:** పాఠశాల భవనం నిర్మించేటప్పుడు తరగతిగదుల్లో తగినన్ని కిటికీలు, వెంటిలేటర్లు ఉండేలా చూసుకోవాలి. కిటికీలు సురక్షితంగా ఉండాలి. విరిగిన గాజు ముక్కలు, ముఖ్యంగా కరెంటు వైర్లు వేలాడుతూ, ఎదురుగా ఉండే ఫిట్టింగులు ఉండకూడదు.

**ప్రయోగశాల:** పాఠశాలలోని ప్రయోగశాలలను నిబంధనల ప్రకారం ఏర్పాటు చేయాలి.

1. అత్యవసర సమయాల్లో విద్యార్థులు చలనానికి తగిన ఖాళీ తప్పనిసరిగా ఉంచాలి.
2. రసాయనాలు, పరికరాలు పిల్లలకు సులభంగా అందుబాటులో లేకుండా పెట్టాలి. వాటిని పర్యవేక్షణలోనే వాడేటట్లు చూడాలి.
3. ల్యాబ్ లో ప్రథమ చికిత్స అందుబాటులో ఉండాలి.
4. గ్యాస్ (వాయువు)ల కోసం ఎగ్జాస్ట్ సదుపాయం ఉండాలి.
5. ల్యాబ్ లో ఏదైనా అత్యవసర పరిస్థితి సంభవిస్తే ఎదుర్కొనేందుకు పాఠశాల బృందానికి శిక్షణ ఇవ్వాలి.
   https://youtu.be/MEIXRLcC6RA

**ఎం.డి.ఎం. - ఆహార భద్రత, పరిశుభ్రత:** ఇది ఆహార పదార్థాలు సేకరించడం, భద్రపరచడం, తయారు చేయడం, వడ్డించడం, వృధా అయిన వాటిని పారేయడమనే అంశాలపై ఇది దృష్టి పెడుతుంది. కిచెన్ షెడ్లను పరిశుభ్రంగా నిర్వహించాలి. విద్యార్థులు, వంట చేసే వడ్డించేవారు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి.

**కనీసం ఒక టీచర్ భోజనం రుచి చూడడం:** ప్రతి రోజు కనీసం ఒక టీచర్ అయినా మధ్యాహ్న భోజనాన్ని రుచి చూడాలి. ఈ ఉద్దేశ్యం కోసమే నిర్వహిస్తున్న రిజిష్టరులో ఆహార రుచిని నమోదు చేయాలి. పిల్లలకు వడ్డించే ముందు టీచరుతో పాటు వంతుల వారీగా ఒక ఎస్.ఎం.సి. సభ్యులు కూడా ఆహారాన్ని రుచి చూడడం వలన దీన్ని మరింత బలోపేతం చేయవచ్చు.

**కిచెన్ షెడ్ ముందు జాగ్రత్తలు:**

| క్ర.సం. | మదింపు సూచికలు | అవును | కాదు |
|---|---|---|---|
| 1 | మీ కిచెన్ షెడ్ అపరిశుభ్ర పరిసరాలకు దూరంగా, శుభ్రమైన ఖాళీ స్థలంలో ఉందా? | | |
| 2 | మీకు కిచెన్ షెడ్డులో తగినంత గాలి, వెలుతురు ఉండి కదలడానికి వీలుగా ఉంటుందా? | | |
| 3 | కిచెన్ నేలను, గోడలను తరచుగా disinfectant తో మీరు శుభ్రపరుస్తారా? | | |
| 4 | బూజు, పాచి పట్టకుండా ఉండేందుకు పాత్రలను తోమి, కడిగి, ఆరబెట్టి భద్రపరుస్తారా? | | |
| 5 | మీ కిచెన్ షెడ్ తరగతిగదిల నుండి వేరుగా, తగినంత దూరంలో, సురక్షితమైన స్థలంలో ఉందా? | | |
| 6 | ఒక వేళ వంటకు కిరోసిన్ / గ్యాస్ వాడుతున్నట్లయితే వంట మనుషులకు (Cook cum Helper-CCH) స్టౌలు, సిలిండర్లు వాడడంలో ప్రత్యేక శిక్షణ ఇవ్వాలి. | | |
| 7 | CCHలు ఏం చేయాలో, ఏం చేయకూడదో స్థానిక భాషలో తెలిపే బోర్డు అందరికీ కనపడే స్థలంలో ఉంచారా? | | |

**CCHల ముందు జాగ్రత్తలు**

| క్ర.సం. | మదింపు సూచికలు | అవును | కాదు |
|---|---|---|---|
| 1 | CCHలు ఉన్నత స్థాయి పరిశుభ్రతను పాటిస్తున్నారా? | | |
| 2 | CCHలు తమ పనిని మొదలుపెట్టే ముందు ఉతికిన బట్టలు ధరించి, గోళ్ళు కత్తిరించుకొని, చేతులు శుభ్రంగా కడుగుతున్నారా? | | |

| క్ర.సం. | మదింపు సూచికలు | అవును | కాదు |
|---|---|---|---|
| 3 | వంట వండేటప్పుడు గాని, వడ్డించేటప్పుడు గాని తల వెంట్రుకలు పడకుండా శుభ్రమైన క్యాప్ ను ధరించాలి. | | |
| 4 | ఆహారంతో పని చేసేటప్పుడు నమలడం, పొగాకు తాగడం, ఉమ్మడం, ముక్కు చీదడం నిషేధించాలి. | | |
| 5 | CCHలు ఉద్యోగానికి అర్హులేనని నిర్ధారించడం కోసం వారికి 2 సంవత్సరాలకు ఒకసారి ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలి. | | |

**చేతులు కడగడం:**

1. తినడానికి ముందు, తిన్న తర్వాత సబ్బుతో చేతులు కడుక్కునేలా ప్రోత్సహించాలి.
2. చేతులు కడిగే సెషన్లను పరిశుభ్రత, పారిశుధ్యం నేర్పే అవకాశాలుగా వాడుకోవాలి.
3. అమ్మాయిలకు, అబ్బాయిలకు చేతులు కడిగే సౌకర్యాలను వేరువేరుగా వారి టాయిలెట్ల పరిధిలో ఏర్పాటు చేయాలి.
4. పిల్లలకు అందేంత ఎత్తులో నీటి పాయింట్లను ఏర్పాటు చేయాలి.
5. సబ్బు పెట్టెను కూడా పిల్లలకు అందేంత ఎత్తులో అమర్చాలి.

   https://youtu.be/Br4sQmiJ1jU

**టాయిలెట్లు/ మరుగుదొడ్లు:** పాఠశాల ఆవరణలో అమ్మాయిలకు, అబ్బాయిలకు టాయిలెట్లు వేరువేరు మరుగుదొడ్లు ఉండాలి. అన్ని మరుగుదొడ్లకు నీటి సౌకర్యం ఉండాలి. అంగవైకల్యం ఉన్న పిల్లలకు నిబంధన ప్రకారం ప్రత్యేక మరుగుదొడ్లు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలి. చేతులు కడుక్కోడానికి సబ్బులు మొదలైనవి అందుబాటులో ఉన్నాయని విద్యార్థులు నిర్ధారణంచుకోవాలి. పిల్లల రక్షణ, గోప్యత కోసం అన్ని మరుగుదొడ్లకు తలుపులు ఉండాలి.

**తాగునీరు:** పాఠశాల ఆవరణ లోపల పిల్లలకు సురక్షితమైన తాగునీరు సరిపడా ఉంచాలి. నీటి నాణ్యతను సంబంధిత అధికారులు క్రమం తప్పకుండా తనిఖీ చేయాలి. తాగునీటి ట్యాంకులకు మూతలుండేటట్లు చూసుకోవాలి. వాటిని నిర్ణీత కాలంలో శుభ్రంగా కడిగించాలి.

ఆటస్థలం: ఆటస్థలంలో పిల్లలను ప్రమాదాల నుండి రక్షించాలంటే పెద్దల పర్యవేక్షణ, ముందు జాగ్రత్తలు తప్పనిసరి.

1. ఆటస్థలంలో ఉండే పరికరాలు దృఢమైనవిగా, మన్నికైనవిగా, పిల్లల భద్రతను దృష్టిలో పెట్టుకొని తయారు చేసినవై ఉండాలి.
2. పిల్లల వయసు ఆధారంగా సరైన ఆట ప్రదేశాన్ని ఎంపిక చేసుకోవాలి.
3. ఆట స్థలంలో ఉండే పరికరాలను మరియు గ్రౌండ్ నిర్వహణపై దృష్టి పెట్టాలి.

**పాఠశాల ఆవరణ, పరిసరాలు:**

1. సురక్షిత వాతావరణాన్ని కల్పించేందుకు పాఠశాలకు, రైల్వే ట్రాక్ కు మధ్య దూరం బాగా ఉండాలి. అలా కానీ పక్షంలో పాఠశాల చుట్టూ ప్రహారీ గోడ ఉండాలి. పాఠశాల గేటు నిర్ణీత సమయాల్లోనే తెరచి ఉంచాలి మరియు పాఠశాల సిబ్బంది పర్యవేక్షణ ఉండేటట్లు చూడాలి.
2. సురక్షిత వాతావరణం కల్పించేందుకు పాఠశాలను రసాయన పరిశ్రమలు కర్మాగారాల నుండి దూరంగా ఉండేటట్లు చూడాలి.
3. పాఠశాల సమీపంలో మద్యం/ నల్లమందు/ జూదం నిర్వహించే స్థలాలను నిషేధించాలి.
4. పాఠశాలలోని ప్రతి సభ్యునికి వైద్యపరమైన అత్యవసర పరిస్థితిల్లో అవలంభించాల్సిన విధానాల గురించి తప్పనిసరిగా అవగాహన కల్పించాలి.

**పిల్లలకు నీటి ప్రమాదాలు, మునిగిపోవడం వంటివి నివారించడం:**

1. ఆవరణలో ఉన్న బావులు, కొలనులకు రక్షణ గోడ నిర్మించాలి. బావిని కప్పి ఉంచే ఇనుప గ్రిల్ ఏర్పాటు చేయాలి. పిల్లలను బావి వైపు వెళ్లకుండా వారి కదలికలను నియంత్రించాలి.
2. పిల్లలను దగ్గరలోని నదులు, కాలువలు, కొలనులు, చెరువుల వైపు వెళ్ళనివ్వకూడదు.
3. పాఠశాల వేళల్లో పిల్లలను బడి ప్రాంగణం బయటకు వెళ్ళనివ్వకూడదు.

**సరిహద్దు గోడలు, గేట్లు:**

ఆర్.టి.ఇ. చట్టం 2009 ప్రకారం ప్రతి పాఠశాలకు సరిహద్దు గోడ (fencing) ఉండాలి.

1. సరిహద్దు గోడ తగినంత ఎత్తు ఉండాలి. తద్వారా దానిని ఎవరూ దూకలేరు. అలాగే దానికి ఫెన్సింగ్ వైర్ అమర్చాలి.
2. పాఠశాలలోకి రావడానికి ముందు, పాఠశాల నుండి వెళ్లే ముందు ప్రత్యేక నిఘా భద్రతా చర్యలు తీసుకోవాలి.
3. బయటి వ్యక్తుల ప్రవేశాన్ని గార్డులుండే ఒక గేట్ ద్వారా మాత్రమే అనుమతించాలి.

## సారాంశం

ఉపాధ్యాయులు, పిల్లలు తమ రోజులో గణనీయమైన భాగాన్ని పాఠశాలలో గడుపుతున్నందున 'మౌలిక వసతులనే' విశాలమైన భావన కిందికి వచ్చే భవనం, ప్రాంగణం, ప్రవేశ ద్వారం, పరిసరాలు సురక్షితంగా ఉంచడం చాలా అవసరం. పాఠశాల పరిపాలనా సిబ్బంది, ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు కూడా ఏదైనా ప్రకృతి లేదా మానవుల ద్వారా వచ్చే విపత్తుకు ప్రతిస్పందించడానికి మెరుగైన అవగాహనతో సిద్ధంగా ఉండాలి. తద్వారా ప్రాణ, ఆస్తి నష్టాలను పూర్తిగా నివారించలేకపోయినా నష్టాన్ని తగ్గించవచ్చు.

## విభాగం 2

"వ్యక్తిగత భద్రత గురించి ఆందోళన చెందే విద్యార్థి అభ్యసనం కొనసాగించలేదు.''

**శీర్షిక:** వ్యక్తిగత భద్రత, రక్షణ.

**అభ్యసన లక్ష్యం:** వ్యక్తిగత భద్రత, రక్షణ విభిన్న కోణాలను అభ్యాసకులు అర్థం చేసుకోగలుగుతారు. వివిధ పరిస్థితులలో తమను తాము రక్షించుకోగలుగుతారు.

**కీలక పదాలు:**

వ్యక్తిగత భద్రత, అభద్రత, భద్రతా చర్యలు

**పరిచయం:**

ఈ మాడ్యూల్ ఉద్దేశం పిల్లలకు, యుక్త వయసులో ఉన్న విద్యార్థులకు సమర్థవంతమైన వ్యక్తిగత భద్రతా వ్యూహాలను బోధించడంలో టీచర్లకు సాయం చేయడం. తద్వారా వారు ఆన్లైన్ లో బాధితులయ్యే అవకాశాలను తగ్గించడం.

**ప్రధాన విషయం:** వ్యక్తిగత భద్రత విద్య ద్వారా ప్రమాదాలు వేధింపుల నుండి తనను తాను రక్షించుకోవడాన్ని ప్రోత్సహించే విధానం వలన ప్రతి చిన్నారి తాను ఎల్లప్పుడూ సురక్షితంగా ఉన్నాననే భావనను కలిగించేలా చేస్తుంది. ఎల్లప్పుడూ సురక్షితంగా ఉండడం బాలల హక్కు. వయసుకు తగిన సమాచారం, నైపుణ్యాలు, భద్రతా చర్యల గురించి అవగాహన కల్పించడం ద్వారా పిల్లలు తమ వ్యక్తిగత భద్రత, రక్షణలో తామే ముఖ్య పాత్ర వహించేలా చేస్తుంది. వ్యక్తిగత భద్రత పిల్లలకు వారి శరీరం వారికి మాత్రమే చెందిందని బోధిస్తుంది. అలాగే వారికి ఇబ్బంది కలిగించే విధంగా లేదా తప్పుడు భావనంతో వారిని తాకే హక్కు ఇతరులకు ఎవరికీ లేదని కూడా బోధిస్తుంది. పిల్లలు తాము నివసించే, ఆడుకునే, అభ్యసించే ప్రదేశాల్లో సురక్షితంగా ఉండే హక్కు వారికి ఉంది. వారిని అసురక్షితమైన, అభద్రతమైన ఏ పని చేయమని బలవంత పెట్టే హక్కు ఎవరికీ లేదు.

**పిల్లలు తెలుసుకోవల్సిన భద్రతా రకాలు:** పిల్లలు మూడు రకాలైన స్పర్శల గురించి తెలుసుకోవాలి.

**సేఫ్ టచ్ (safe touch):** మనలను ఎవరైనా తాకినప్పుడు ఆ స్పర్శ సురక్షితంగా, సహాయకరంగా, సంతోషంగా అనిపిస్తే అది సేఫ్ టచ్. కరచాలనం (హ్యాండ్ షేక్) సేఫ్ టచ్ కు ఒక సాధారణ ఉదాహరణ.

**అన్-సేఫ్ టచ్ (unsafe touch):** ఎవరైనా మనలను తాకినప్పుడు అది మన ప్రైవసీ, భద్రత, గౌరవాన్ని ఉల్లంఘించినట్లు అనిపిస్తే అది అన్-సేఫ్ టచ్. అన్-సేఫ్ టచ్ లు వేధింపు స్వభావాన్ని కలిగి ఉంటాయి. పిల్లల ప్రైవేట్ భాగాలను ఉద్దేశపూర్వకంగా తాకడం, అన్-సేఫ్ టచ్ కు ఉదాహరణలు.

**కన్ఫ్యూజింగ్ టచ్ (confusing touch):** ఎవరైనా మనలను తాకినప్పుడు మనకు అసౌకర్యంగా కష్టంగా, భయంగా అనిపించినప్పుడు అది కన్ఫ్యూజన్ టచ్ లు. ఇవి సేఫ్ టచ్ ల లాగే అనిపించినా అవి మన సమ్మతి లేకుండా జరుగుతాయి. ఈ ప్రక్రియలో తాకడం సేఫ్ టచ్ తో మొదలైననప్పటికీ, నెమ్మదిగా కన్ఫ్యూజింగ్ టచ్ లోకి మారుతుంది. కన్ఫ్యూజింగ్ టచ్ కి పిల్లల ప్రతిస్పందన ఎలా ఉందో గమనించి, దాని ఆధారంగా అన్-సేఫ్ టచ్ వైపు వెళ్లాలా వద్దా అని ఆ వ్యక్తి నిర్ణయించుకుంటాడు. అందుకే పిల్లలకు కన్ఫ్యూజింగ్ టచ్ భావన గురించి బోధించడం ఎంతో అవసరం.

https://youtu.be/qVAsTcG2fes

https://youtu.be/zNTUMNKSNwk

ఇక్కడొక కృత్యం ఉంది. కింద కొన్ని చిత్రాలను ఇచ్చారు. సేఫ్ టచ్, అన్-సేఫ్ టచ్ ను గుర్తించండి.













**పోక్సో చట్టం (POCSO Act):** ఈ రోజుల్లో పిల్లలపై లైంగిక నేరాల సంఘటనలు పెరుగుతున్నాయన్న విషయం మనం చూస్తూనే ఉన్నాం. భారత ప్రభుత్వంలోని బాల, మహిళా అభివృద్ధి మంత్రిత్వశాఖ నిర్వహించిన సర్వే ప్రకారం, భారతదేశంలోని 53% పిల్లలు లైంగిక వేధింపుల బాధితులే. అంటే ప్రతి ఇద్దరిలో ఒకరు కనీసం ఒక్కసారైనా లైంగిక వేధింపులకు గురైనవారే. ఈ చట్టం లైంగిక వేధింపులు, లైంగిక అత్యాచారం, అశ్లీల చిత్రాల నుండి పిల్లలకు రక్షణ కల్పిస్తుంది. ఈ చట్టం ప్రకారం పిల్లలంటే 18 సంవత్సరాల కంటే తక్కువ వయసున్న వ్యక్తులు. ఈ చట్టం లింగ తటస్థమైనది.

https://youtu.be/zdP4Y8LdfQE

**మన బిడ్డకు వచ్చే ప్రమాదాలేంటి?**

ఆడ, మగ అన్ని వయస్సుల పిల్లలు అపహరణకు, వేధింపులకు గురయ్యే అవకాశం ఉంది. కొన్ని సందర్భాలలో అత్యాచారం చేసే వ్యక్తులు పిల్లలకు వ్యక్తిగతంగా తెలిసిన వాళ్ళే అయి ఉంటారు. వారు నమ్మకమైన బాధ్యతాయుతమైన స్థానాల్లో ఉంటారు. అందుకే పిల్లలను ఈ కింది నియమాలను పాటించేలా శిక్షణివ్వాలి.

1. మూడు రకాల స్పర్శల గురించి తెలుసుకోవాలి.
2. అపరిచితులకు వారి ఇంటి చిరునామా, టెలిఫోన్ నెంబర్లు, ఇతర వ్యక్తిగత సమాచారం ఇవ్వకూడదు.
3. వ్యక్తిని గుర్తించే వరకు తలుపు తెరవకూడదు.
4. పార్కులు లేదా ఆట స్థలాల్లో ఏకాంత ప్రదేశాలలో ఆడకూడదు.
5. అపరిచితుల నుండి ఎటువంటి బహుమతులు స్వీకరించవద్దు.
6. తల్లిదండ్రుల నుండి ఏదీ దాచి పెట్టవద్దు.

   https://youtu.be/SY7RhBszp0k

**బాలలపై అత్యాచారం, లైంగిక హింసను నివారించడం, గుర్తించడం, రిపోర్ట్ చేయడం పట్ల సిబ్బందికి అవగాహన**

లైంగిక అత్యాచారాల ప్రాథమిక లక్షణాలు, అత్యాచారం చేసే వ్యక్తి పిల్లలను మచ్చిక చేసుకునే ప్రక్రియ, లైంగిక అత్యాచారాల కీలక సూచికల గురించి అర్థం చేసుకునేలా సిబ్బందికి బోధించాలి. అలాగే సరిగ్గా లేని లేదా హానికరమైన ప్రవర్తన, ప్రమాద పరిస్థితులు, హద్దు మీరి ప్రవర్తించడం లాంటివి ఎదురైనప్పుడు వెంటనే ఎలా ప్రతిస్పందించాలో కూడా వారికి తెలిపి వారిని సిద్ధంగా ఉంచాలి.

**అదనపు రక్షణలు:**

1. ఫిర్యాదులు/ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం పాఠశాలలో నెలకొల్పడం.
2. సీసీ టీవీలను అమర్చడం.
3. బాగా వెలుతురుతో అందుబాటులో ఉండే టాయిలెట్లు.
4. విద్యార్థుల ప్రవర్తన, పనితీరుపై పర్యవేక్షణ.

**బహిష్టు విద్య:** పునరుత్పత్తి వయసు గల స్త్రీలు లేదా బాలికలను ప్రభావితం చేసే ఒక ప్రధాన ఆరోగ్య సమస్య ఋతు పరిశుభ్రత నిర్వహణ (Menstrual Hygiene Management-MHM) కొంత మంది బాలికలకు పునరుత్పత్తి వయసులోకి మారడం భయం, ఆందోళనలతో కూడుకున్నది. వారికి బహిష్టు

గురించి వారి శరీరంలో జరిగే మార్పుల గురించి అవగాహన లేకపోవడం ఇందుకు ఒక కారణం. పాఠశాల వయసు గల పిల్లలు MHM కు ఎన్నో అడ్డంకులను ఎదుర్కొంటారు. ఎందుకంటే చాలా పాఠశాలలో అవసరమైన సౌకర్యాలు, సామాగ్రి, అమ్మాయిలకు బహిష్టు సమయంలో ఇవ్వవలసిన సహాయం గురించి అవగాహన ఉండదు. ఇది అమ్మాయిల విద్యను, పాఠశాలలో వారి సామర్థ్యాన్ని ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది. అదేకాక పాఠశాలల్లో నీరు, పారిశుధ్యం లేకపోవడం వల్ల ఋతు పరిశుభ్రతను పాటించడం దాదాపు అసాధ్యం.

ఇందువలన బాలికలు ఒత్తిడిని, ఇబ్బందిని ఎదుర్కొంటారు. దీనికి తోడు సంఘంలో ఋతుక్రమానికి సంబంధించి కొన్ని స్థానిక సాంస్కృతిక నమ్మకాలు, నిషేధాలు ఉంటాయి. ఇవి అమ్మాయిల శారీరక/ మానసిక శ్రేయస్సుకు ముప్పు కలిగిస్తాయి.

https://youtu.be/EcqtztE4QrY

**బహిష్టు ఆరోగ్యం, పరిశుభ్రతలో పాఠశాల పాత్ర:** బాల బాలికలకు అవగాహన కల్పించడంలో జ్ఞానాన్ని పెంపొందించడంలో, వారికి ప్రాథమిక అవసరాలైన నీరు, పారిశుధ్యం, పరిశుభ్రత సౌకర్యాలు ఉండేలా చూడడంలో పాఠశాల కీలక పాత్ర వహించాలి. ఒక టీచర్ ముందస్తుగా, సరైన చర్య తీసుకుంటే పాఠశాలలో ఉండే ఒక యుక్త వయసులో ఉన్న అమ్మాయి ఋతుక్రమం ఆరంభం కాగానే, పాఠశాలలో ఉండడమా లేదా బడి మానడమా అన్న విషయాన్ని నిర్ధారిస్తుంది.

**స్క్రీనింగ్, ఆరోగ్య సంరక్షణ:**

- సాధారణ ఆరోగ్యం/ పోషకాహార స్థితి, టీకాలు, నులిపురుగుల (deworms) నిర్మూలన, దృష్టి సమస్యలు, వినికిడి సమస్యలు, దంతాల చెకప్, సాధారణ చర్మ సమస్యలు, అభ్యసన లోపాలు, ప్రవర్తనా సమస్యలు మొదలైన వాటిని పాఠశాలలో ఎప్పటికప్పుడు స్క్రీనింగ్ చేయాలి.
- పాఠశాలకు వెళ్లే చిన్న పిల్లల్లో సాధారణంగా ప్రబలే వ్యాధుల నుండి సంరక్షణ కోసం ప్రాథమిక ఔషధ కిట్ పాఠశాలలో అందుబాటులో ఉండాలి.
- ప్రత్యేక శ్రద్ధ అవసరమయ్యే పిల్లలకు, సంబంధిత డాక్టరును సంప్రదించాలి.

# విభాగం 3

“పిల్లల భావోద్వేగాలను మనమింకా పట్టించుకోకుండా ఉండలేమని లేదా వారి భావాలతో సంబంధం లేకుండా వారు నేర్చుకోగలరని భ్రమించలేం.’’

**శీర్షిక:** భావోద్వేగ భద్రత రక్షణ

**అభ్యసన లక్ష్యం:** అభ్యాసకులు వారి భావోద్వేగ భద్రతపై ప్రభావం చూపే విభిన్న కారకాలను అర్థం చేసుకోగలుగుతారు. వారు ఎటువంటి పరిస్థితులలోనైనా వారి భావోద్వేగాలను సంయమనంతో వ్యక్తీకరించగలరని కూడా అర్థం చేసుకుంటారు.

**కీలక పదాలు:** భావోద్వేగ పరిపక్వత, ఒత్తిడి సంబంధాలు, మానసిక భయాలు, ఆందోళన, పీడనం, కుంగుబాటు (డిప్రెషన్)

**పరిచయం:**

సానుకూల అభ్యసన వాతావరణాన్ని నిర్వచించే క్రమంలో భావోద్వేగ భద్రత కూడా దానిలో భాగంగా పరిగణించబడుతుంది. అది మానసిక శ్రేయస్సు, సానుకూల విద్యా విషయక, సామాజిక ఫలితాలకు సంబంధించినది. పాఠశాలల్లో సహాయ సంబంధాలకు విలువ ఇవ్వడం, గౌరవించబడడం, పరిమితులు ఉంచడం విద్యార్థులు తమ సామర్థ్యాలను విద్యా పరంగా, సామాజికంగా, వ్యక్తిగతంగా సాధించడంలో సాయం చేయడం ద్వారా పాఠశాలల్లో భావోద్వేగ భద్రత సాధించబడుతుంది. భావోద్వేగ పరంగా సురక్షితంకాని వాతావరణాలు, ఒత్తిడి, తక్కువ హాజరు, అభ్యసనంలో నిమగ్నం కాకపోవడానికి దారితీస్తాయని పరిశోధనలు సూచిస్తున్నాయి. అలాగే భావోద్వేగ పరంగా సురక్షిత వాతావరణాలు మెరుగైన అభ్యసనా అనుభవాలను కలగజేస్తున్నాయని కూడా పరిశోధనలు చెబుతున్నాయి. భావోద్వేగ భద్రతా జ్ఞానం లేమిని అధిగమించడం, సవాల్ చేయడం ద్వారా విద్యార్థుల విద్యా విషయక, ప్రవర్తనా పరమైన, భావోద్వేగ, శారీరక, మానసిక శ్రేయస్సు ఫలితాలు సానుకూలంగా ప్రభావితమయ్యే అవకాశాలున్నాయి.

**ప్రధాన విషయం: భావోద్వేగ భద్రతకు ఆటంకం కలిగించి ఒకరికి దూరం కావడానికి దారితీసే అంశాలు**

ఒకరికి దూరమవ్వడం (disconnect కావడం) అనేది ఇంతకుముందే ఏర్పడిన సంబంధానికి ముప్పుగా భావించాలి. ఒకరికి దూరం అవుతున్నామన్న భావన మనలో ఒంటరి వారమన్న లేదా ఎక్కడో ఉన్నామన్న భావాన్ని కలిగించవచ్చు. ఆ సంబంధం బీటలు వారవచ్చు. మనకు ఒకరిపై ఒకరికి నమ్మకం ఉండదు. మన మనసులో ఉన్న మాట చెప్పలేమని, బలహీనమవుతామని అనుకుంటాం. ఇతరులు ఎలా స్పందిస్తారోనన్న భయానికి మన నిజమైన భావాలు ప్రదర్శించలేం.

| క్ర.సం. | అంశాలు | కారణాలు/ ఎందుకు అలా జరుగుతుంది | చేయవలసిన కృత్యం | ఫలితం |
|---|---|---|---|---|
| 1 | ఒత్తిడి | ప్రమాదకర పరిస్థితులు, అంతర్గత ఘర్షణలు, ఆత్మ | మెడిటేషన్ లాంటి mindfulness టెక్నిక్ ల | ఒత్తిడిని మెరుగ్గా నిర్వహించాలి. స్వీయ |

| క్ర.సం. | అంశాలు | కారణాలు/ ఎందుకు అలా జరుగుతుంది | చేయవలసిన కృత్యం | ఫలితం |
|---|---|---|---|---|
| | | గౌరవాన్ని కోల్పోవడం వల్ల తలెత్తిన మానసిక ఒత్తిడి, ఇబ్బంది | ద్వారా ఒత్తిడికి మీ ప్రతిస్పందనలను బలోపేతం చేసుకోవచ్చు. | నియంత్రణ, విద్యపై దృష్టి |
| 2 | యుక్త వయస్కుల సమస్యలు | 1. హార్మోన్ మార్పులు<br>2. తల్లిదండ్రుల నిర్లక్ష్యపు పెంపకం<br>3. మద్యం, డ్రగ్స్ వ్యసనానికి అలవాటుపడడం | 1. శారీరక మార్పులు అంగీకరించడంలో వారికి సాయపడండి.<br>2. విద్యార్థుల పట్ల శ్రద్ధ చూపండి, వారిని గౌరవించండి.<br>3. సృజనాత్మకతను, స్వీయ వ్యక్తీకరణను ప్రోత్సహించండి. | స్వీయ జ్ఞానం, స్వీయ నియంత్రణ కెరీర్ పట్ల ఆశావహంగా ఉండడం |
| 3 | పరీక్షల ఒత్తిడి | 1. చాలీ చాలని నిద్ర<br>2. బలహీన అధ్యయన శైలులు (weak study patterns)<br>3. ఆందోళన చెందడం<br>4. సరైన పోషణ లేకపోవడం | 1. ముందస్తు ప్రణాళిక తయారీ<br>2. సమాచారాన్ని సరిగ్గా అమర్చడం కోసం ఒక మైండ్ మ్యాప్ సృష్టించడం<br>3. చదువుకునేటప్పుడు చిన్న చిన్న విరామాలు తీసుకోవడం<br>4. సరైన సమతుల ఆహార తినడం, సరైన నిద్ర పోవడం | పరీక్షల భయాన్ని అధిగమించడం చక్కటి ఫలితాలు పొందడం |
| 4 | సహచరుల ఒత్తిడి | సహచరుల ఒత్తిడి ప్రతికూల ప్రభావాలు:<br>1. మద్యం, సిగరెట్లు లేదా డ్రగ్స్ వాడమని బలవంతం చేయడం<br>2. ప్రవర్తనలు (risk taking) ప్రమాదాలను లెక్కచేయని అవలంభించమని ఒత్తిడి చేయడం<br>3. పాఠశాల పని నుండి దృష్టి మరల్చడం. | 1. స్టడీ గ్రూప్ తయారు చేసుకోవడం.<br>2. ఆరోగ్యకరమైన సంబంధాలు పెంపొందించుకోవడం<br>3. ఒకరికొకరు ప్రేరణ కలిగించుకోవడం<br>4. భావోద్వేగ బంధాలు | తనదైన భావన, సహాయం, ఆత్మ విశ్వాసం పెరగడం; సానుకూల అభిరుచులు, ఆసక్తుల పరిచయం |
| 5 | కుంగుబాటు (డిప్రెషన్) | ఊబకాయడం, సహచరులతో సమస్యలు, దీర్ఘకాలికంగా బెదిరింపులు, విద్యా విషయక | 1. శారీరక వ్యాయామం<br>2. Mindfulness<br>3. విశ్రాంతి తీసుకోవడం<br>4. సామాజికంగా అందరితో | జీవితంపై దృక్కోణంలో మార్పు ప్రోత్సాహం. సానుకూల దృష్టి, |

| క్ర.సం. | అంశాలు | కారణాలు/ ఎందుకు అలా జరుగుతుంది | చేయవలసిన కృత్యం | ఫలితం |
|---|---|---|---|---|
| | | సమస్యలతో ఆత్మాభిమానంపై ప్రతికూల ప్రభావం పడడం | పరస్పరం చర్చ.<br>5. ఆధ్యాత్మిక జీవితం<br>6. చికిత్స, మందులు వాడడం | ఆశావహ దృక్పథం. |
| 6 | కోపాన్ని ప్రదర్శించడం | కుటుంబ పరిస్థితులు సరిగ్గా ఉండకపోవడం తల్లిదండ్రుల ఒత్తిడి, ఉద్విగ్నత, ప్రేమ, శ్రద్ధ లేకపోవడం కోపానికి, దూకుడుకు కారణాలు | 1. ధ్యాసతో శ్వాస పీల్చడం<br>2. పదే పదే అవే విషయాలను పట్టుకొని వేలాడకపోవడం | ప్రశాంతత, మనశ్శాంత సహనం |
| 7 | ఆందోళన | ఎక్కువ చేయాలని ప్రణాళిక వేసుకోవడం, ఒత్తిడి పెరగడం, బాధ | 1. యోగా<br>2. పోషకాహారం<br>3. శ్వాస వ్యాయామాలు<br>4. చాలినంత నిద్ర | ఉల్లాసం, ప్రశాంతత, సంతృప్తి, ఆత్మ విశ్వాసం, తన పైన తన నమ్మకం ఉండడం. |

https://www.youtube.com/watch?v=RzPcWnrdlmw

**భావోద్వేగ పరిపక్వత:** భావోద్వేగంగా పరిణతి చెందిన వ్యక్తి ఏ పరిస్థితికైనా సర్దుబాటు చేసుకోగలడు. తగిన నిర్ణయం తీసుకొని ప్రతి సమస్యను శాంతియుతంగా ఎదుర్కోగలడు. ఒక వ్యక్తికి స్వీయ అవగాహన, సానుకూలత, స్వీయ నియంత్రణ, అవసరమైన చోట తగినట్టుగా మారడం, సహానుభూతి, జవాబుదారీతనం గురించిన అవగాహన భావద్వేగ పరిణతి వలన వస్తుంది. అంటే భావోద్వేగ పరిమితి ఉన్న వ్యక్తి జీవితంలోని సంక్లిష్టతలను శాంతియుతంగా తనకు తాను మలుచుకోగలడు.

భావోద్వేగ పరిణతి అంటే మీ భావోద్వేగాలను స్వీయ-నియంత్రణతో నిర్వహణ గావించడం. అలాగే వాటిని అర్థం చేసుకోవడానికి ప్రయత్నించడం. భావోద్వేగంగా పరిణతి చెందిన వ్యక్తి అయితే మీరు భావోద్వేగాలను బలహీనతగా చూడరు. బదులుగా మీరు వాటిని విలువైనవిగా భావిస్తారు. వాటిని దాచిపెట్టడానికి ప్రయత్నించరు. ఒత్తిడితో కూడిన పరిస్థితిని ఎదుర్కోవడంలో ఒక వ్యక్తి సామర్థ్యం భావోద్వేగ పరిణతిలో ఉంటుంది. మన భావోద్వేగాలు రెండు భాగాలను కలిగి ఉంటాయి: మన శరీరం ఉద్రేక స్థితిని పొందడం, ఉద్రేకం కలిగించిన భావోద్వేగానికి మన జ్ఞానంతో ఒక పేరు పెట్టడం. భావోద్వేగ పరిపక్వత కలిగిన ఒక వ్యక్తి తన భావోద్వేగాలను, ఇతరుల భావోద్వేగాలను సమర్థవంతంగా అర్థం చేసేందుకు సాయపడుతుంది. పరిపక్వత ఒక వ్యక్తి జీవితంలో ఒక ముఖ్యమైన అంశం. పరిపక్వత కలిగిన వ్యక్తి ఒత్తిడితో కూడిన పరిస్థితులను, జీవితంలోని ఇతర కష్టాలను మెరుగ్గా ఎదుర్కొంటాడు. పరిపక్వత కలిగిన వ్యక్తిని, మేధో పరంగా, భావోద్వేగ పరంగా, ఆధ్యాత్మికంగా అభివృద్ధి చెందిన వ్యక్తిగా

పరిగణించవచ్చు. కనుక మన భావోద్వేగాలను నియంత్రించి, వాటిని నిర్వహించే సామర్థ్యం కలిగి ఉండడం ఎంతో ముఖ్యం. భౌతిక పరిపక్వతతో కింది ముఖ్య భాగాలు ఉన్నాయి.

- భావోద్వేగ స్థిరత్వం (ఎమోషనల్ స్టెబిలిటీ): ఏదైనా పరిస్థితులలో వ్యక్తిని అతిగా ప్రతిస్పందించనీయకుండా ఆపగలిగే సామర్థ్యం.
- భావోద్వేగ పురోగతి (ఎమోషనల్ ప్రోగ్రెషన్): సానుకూల ఆలోచనలు కలగడానికి వ్యక్తి తన వాతావరణానికి సంబంధించిన భావోద్వేగాలతో ఉన్న సజీవత్వాన్ని అనుభవించడం.
- సామాజిక సర్దుబాటు (సోషల్ అడ్జస్ట్మెంట్): సమాజానికి అనుగుణంగా తనను తాను సర్దుబాటు చేసుకోవడంలో భాగంగా సమాజంలోని వ్యక్తులతో సమర్థవంతంగా వ్యవహరించే వ్యక్తి సామర్థ్యం.
- వ్యక్తిత్వ సమగ్రత: వివిధ అంశాలలో వ్యక్తి ఉద్దేశాలను, గతిశీలంగా ఉన్న ధోరణులను ఏకీకరణ చేసే పక్రియ. దీని ఫలితంగా సామరస్య సహచర్యం, అలాగే అంతర్గత వైరుధ్యాలు పెరుగుతాయి.
- స్వాతంత్ర్యం: ఒక వ్యక్తి స్వేచ్ఛ స్వయం సమృద్ధిగా ఉండడం, ఇతరుల ద్వారా నియంత్రించబడడాన్ని ప్రతిఘటించడం.

## సారాంశం

పై అంశాల ఆధారంగా తరగతిగదుల్లో పిల్లల భావోద్వేగ భద్రత, రక్షణ రెండు విధాలుగా ముఖ్యమని చెప్పవచ్చు. మొదటిది అభ్యసనపై భావోద్వేగాల ప్రభావం ఉంటుంది. మనకు లభించే సమాచారాన్ని ప్రాసెస్ చేసి, మనం ఎదుర్కొంటున్నది ఏది అని అర్థం చేసుకునే మన సామర్థ్యాన్ని అవి ప్రభావితం చేస్తాయి. అందుకే ఈ కారణాల వల్ల టీచర్లు పిల్లల అభ్యసన బాగా జరగాలంటే, వారు ఒక సానుకూల భావోద్వేగ పరంగా భద్రత కలిగిన తరగతిగదులను సృష్టించాలి. రెండవది మన భావాలను, సంబంధాలను ఎలా నిర్వహించుకోవాలో నేర్చుకోవడం ఒక రకమైన భావోద్వేగ మేధస్సు కిందకి వస్తుంది. దీని వల్ల వ్యక్తులు జీవితంలో విజయం సాధిస్తారు.

https://www.youtube.com/watch?v=YE8xpYutZDI

## విభాగం 4

"సామాజిక భద్రత ఒక ఫలితం కాదు, అది ఒక ప్రక్రియ. మనం అమలు చేసే ప్రతి భద్రతా చర్య ఏదో ఒక ముఖ్యమైన లక్ష్యం కోసమే."

**శీర్షిక:** సామాజిక భద్రత రక్షణ

**అభ్యసన లక్ష్యం:** అభ్యాసకులు పిల్లల సామాజిక భద్రత, రక్షణను ప్రభావితం చేసే అంశాలను అర్థం చేసుకుంటారు.

**కీలక పదాలు:** సమాజం, ప్రవర్తన, వైఖరి, శిక్ష, వేధింపు, వివక్ష, సోషల్ మీడియా.

**పరిచయం:** విద్యార్థుల ప్రవర్తన, వైఖరులను ప్రభావితం చేయడంలో సమాజం కీలక పాత్ర వహిస్తుంది. సమాజంలో పిల్లల ప్రవర్తనను ప్రభావితం చేసే సానుకూల, ప్రతికూల అంశాలు ఉన్నాయి. సైన్స్ టెక్నాలజీ అభివృద్ధితో ప్రజల ఆలోచనలు, నమ్మకాలలో వేగంగా మార్పు వస్తోంది. ఇది నేరుగా పిల్లల ఆలోచనా విధానంపై ప్రభావం చూపుతుంది. సోషల్ మీడియా మరింత చురుకుగా ఉండటం వలన విద్యార్థులపై అనేక విధాలుగా బలమైన ముద్ర వేయవచ్చు.

**ప్రధాన విషయం:** సామాజికంగా సురక్షితమైన వాతావరణం, పిల్లలకు తాము ఎవరో, ఏమి అనుభూతి చెందుతున్నారో, ఇతరులతో సంభాషించేటప్పుడు ఏం ఆశించాలో అర్థం చేసుకోవడానికి సహాయపడుతుంది. అది కింది సామర్థ్యాలను వృద్ధి చేస్తుంది. సానుకూల సంబంధాలను ఏర్పరచుకోవడం, కొనసాగించడం. తమను తాము అనుభవాలు పొందడం, మేనేజ్ చేసుకోవడం, వ్యక్తీకరించడం. పర్యావరణాన్ని శోధించడం, దానితో నిమగ్నం కావడం. ఇతరులతో ఎలా మెలగాలో అర్థం చేసుకోవడానికి అవసరమైన విలువలు, జ్ఞానం, నైపుణ్యాలను ఇందులో నేర్చుకుంటారు. ఇంట్లో, బడిలో రోజువారీ అనుభవాలు పిల్లలు సామాజిక నైపుణ్యాలు అభివృద్ధి చేసుకోవడంలో సహాయపడతాయి. ప్రధాన చట్టాలు, నిబంధనలకు తోడు పాఠశాలలు పిల్లల్లో సానుకూల వైఖరి, ప్రవర్తన పెంపొందించే పద్ధతులను అవలంభించవచ్చు. బెదిరింపు, శారీరక హాని కలిగించడం, ఆస్తి విధ్వంసం, లైంగిక వేధింపులు లాంటి తీవ్రమైన పరిస్థితులలో చివరి ప్రయత్నంగా శిక్షలు సమర్థించవచ్చు.

**శారీరక శిక్ష:** ఆర్.టి.ఇ. చట్టం 2009 ప్రకారం శారీరక శిక్షను, శారీరక దండన, మానసిక వేధింపు లేదా వివక్షగా గుర్తించవచ్చు. POCSO చట్టం ప్రకారం శారీరక శిక్షలో అన్ని రకాల లైంగిక నేరాలు ఉంటాయి.


**భౌతిక శిక్ష:** భౌతిక శిక్ష అనేది పిల్లలకి శారీరక హాని కలిగించడంతో సహా నొప్పి, గాయం, అసౌకర్యం కలిగించే ఏదైనా చర్య.

**మానసిక వేధింపులు:** మానసిక వేధింపులు అంటే పిల్లల మానసిక ఆరోగ్యానికి హాని కలిగించే, భౌతికం కానీ ఏదైనా చర్య. ఉదా: పిల్లల గౌరవాన్ని దెబ్బతీసే లేదా వారి గౌరవాన్ని తగ్గించే వ్యంగ్యపూరిత వ్యాఖ్యలు, పేర్లు పెట్టడం, అవమానకరమైన విశేషణాలను ఉపయోగించి తిట్టడం.

**వివక్ష:** పిల్లల కులం/లింగం, వృత్తి, ప్రాంతం కారణంగా ఏ చిన్నారి పట్లయినా పక్షపాత అభిప్రాయాలు, ప్రవర్తన కలిగి ఉండడం వివక్ష. ప్రత్యేక సామాజిక సమూహం/ లింగం/ సామర్థ్యం వైకల్యం గురించి కించపరిచే వ్యాఖ్యలు చేయడం ద్వారా సంఘం సామాజిక వైఖరులు, పక్షపాత ధోరణులను పాఠశాలల్లోకి తీసుకురావడం.

**బెదిరించడం, భయపెట్టడం:** బెదిరింపులు బెదిరించే వారిని నేరుగా బాధితులకు రావచ్చు (ఉదా: భౌతికంగా భయపెట్టడం, దాడి చేయడం, తిట్టడం, అవసరం లేకున్నా ఒకరిపై ప్రత్యేక దృష్టి పెట్టడం, బెదిరించడం, బెదిరింపులకు గురైన వారిపై తీవ్ర, హానికర ప్రభావం చూపుతుంది. ఈ ప్రభావం వెంటనే కనబడవచ్చు లేదా దీర్ఘకాలికంగా ఉండవచ్చు.

**మాదకద్రవ్యాల దుర్వినియోగం:** మద్యం, సైకో యాక్టివ్ (psycho active) డ్రగ్స్, అస్థిర ద్రావకాలు (volatile solvents) లాంటి రసాయన వినియోగం వల్ల ఉత్పన్నమయ్య పరిస్థితి




**సోషల్ మీడియా ఉపయోగించడం:** ఫేస్-బుక్, ట్విట్టర్, స్నాప్ చాట్, ఇన్-స్టాగ్రామ్ అండ్ సోషల్ మీడియా, ఒకే రకమైన ఆసక్తులున్న ఇంటర్నెట్ వినియోగదారుల కమ్యూనిటీలు. ఒకసారి నెట్వర్క్ లో చేరిన తర్వాత ఒకరితో ఒకరు కమ్యూనికేట్ చేసుకోవచ్చు. సంగీతం, ఫోటోలు, వీడియోలు పంచుకోవచ్చు. ఎన్నో ఆన్లైన్ ప్రమాదాల లాగానే పిల్లలు తమ వ్యక్తిగత సమాచారం జాగ్రత్తగా చూసుకోకపోతే సమస్య ఎదురు కావచ్చు. మీరు తెలుసుకోవాల్సిన ప్రమాదాలు

- సైబర్ బుల్లీయింగ్
- ప్రైవసీపై దాడి

- పిల్లల అభ్యంతరకరమైన చిత్రాలు, మెసేజ్ లు చూడడం
- అపరిచిత వ్యక్తులు పిల్లలను అభ్యంతరకర పనులు చేసేందుకు తయారు చేయడం

https://www.youtube.com/watch?v=yGMxMqnR060

**సోషల్ మీడియాను ఉపయోగిస్తున్నప్పుడు సురక్షితంగా ఉండడం:** మీ పిల్లలు వారు పంపే చిత్రాలు, సందేశాల పట్ల జాగ్రత్తగా ఉండేటట్లు చూసుకోండి. అవి ఎంత నమ్మకస్తులకు పంపుతున్నా సరే. సోషల్ నెట్వర్కింగ్ సైట్ లో మీ పిల్లలను ఎవరైనా ప్రేరేపించడం (groom) చేస్తున్నారని లేదా మీ పిల్లలను అనుసరిస్తున్నారని లేదా వేధిస్తున్నారని అనుమానిస్తే మీరు పోలీసులను సంప్రదించండి.

**ఆమోదయోగ్యమైన ఇంటర్నెట్ వినియోగం:** ఇంటర్నెట్ కనెక్ట్ చేయబడిన కంప్యూటర్ తప్పనిసరిగా ఫ్యామిలీ రూమ్ లోనే ఉండాలి. దాని స్క్రీన్ మీరు చూడగలిగేటట్లు బయటికి ఉండాలి. మీ పిల్లలు అనుకోకుండా ఒక ఆమోదయోగ్యం కాని website కి వెళితే, ఆ విషయం వారు మీకు చెప్పాలి. మీరు దానిని హిస్టరీ ఫోల్డర్ నుండి తీసేయాలి. దాని అడ్రసును పేరెంటల్ కంట్రోల్ ఫిల్టర్ లిస్టుకు చేర్చాలి.

**చైల్డ్ ఫ్రెండ్లీ సెర్చ్ ఇంజన్స్:** మీ పిల్లలకు చైల్డ్ ఫ్రెండ్లీ సెర్చ్ ఇంజన్ల గురించి అవగాహన కల్పించాలి. ఇవి సరైనవి కాని ఇంటర్నెట్ సైట్లను ఫిల్టర్ చేస్తాయి. తద్వారా మీ పిల్లలు సురక్షితంగా ఇంటర్నెట్లో సెర్చ్ చేయవచ్చు.

http://www.wisekids.org.uk/Kids_safe_search_engines.htm

**ఆన్లైన్ గేమింగ్:** ఇతర ఆటగాళ్లతో ఆన్లైన్ లో పరస్పర చర్య (interact) చేయగల ఏ వీడియో గేమ్ అయినా ఆన్లైన్ గేమ్ గా చెప్పవచ్చు. ఆన్లైన్ గేమ్స్ ఇంటర్నెట్ గేమ్స్ నుండి భారీ మల్టీ ప్లేయర్ ఆన్లైన్ గేమ్స్ వరకు ఉంటాయి.

ఆన్లైన్ గేమింగ్ విద్యార్థులలో ఈ ప్రతికూల ప్రభావాలను కలిగిస్తుంది.

- వ్యసనం
- సామాజిక వివక్షత
- డబ్బులు నష్టపోయే విషపూరితమైన (toxic) గేమింగ్ ఎన్విరాన్మెంట్ కు బలికావచ్చు.
- పేలవమైన విద్యా విషయక పనితీరు
- మానసిక ఆరోగ్య సమస్యలు

**పాఠశాల పాత్ర:** అవాంఛనీయమైన అంశాలైనటువంటి శారీరక శిక్షలు, మానసిక వేధింపు, వివక్ష, బెదిరింపు, అత్యాచారం, భయపెట్టడం, పదార్థాల దుర్వినియోగం, సోషల్ మీడియా ప్రభావాలను నిరోధించే బాధ్యత, పాఠశాల భాగస్వాములైన ప్రధానోపాధ్యయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు,

స్థానిక సంఘాలతో సహా అందరూ ఉమ్మడిగా మరియు వ్యక్తిగతంగా ఉంటుంది. బెదిరింపు సంఘటనలను గుర్తించడానికి, మెసేజ్ చేయడానికి బెదిరింపు నిరోధక కమిటీని ఒక దానిని పాఠశాలలో ఏర్పాటు చేయాలి. ప్రాథమిక, ప్రాథమికోన్నత, సెకండరీ పాఠశాలలో కౌన్సిలరును ఏర్పాటు చేయడం వలన పిల్లల్లో అవగాహన కల్పించవచ్చు. అలాగే ఆపద సమయంలో పిల్లలు ముందుకొచ్చి మాట్లాడే ధైర్యం కలిగించవచ్చు.

## సారాంశం

పిల్లలు వివిధ వయసులలో వివిధ పరిస్థితులు, సందర్భాల ద్వారా సామాజికంగా ఎదుగుతారు. ఈ సందర్భాలు వివిధ సంభాషణలను పరిశీలించడం లేదా పాల్గొనడం కావచ్చు. పిల్లలు ఎదుర్కొన్న సందర్భాలే భవిష్యత్తులో వారు ఏ రకమైన మనుషులుగా మారుతారో నిర్ణయిస్తాయి. వారిని ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రభావితం చేసే సమస్యలను ఎలా ఎదుర్కోవాలో వివిధ సందర్భాలకు, పరిస్థితులకు తగినట్టు తమను తాము ఎలా మార్చుకోవాలో పిల్లలు నేర్చుకుంటారు. ఒక వ్యక్తి ఎలా ప్రవర్తిస్తాడో, ఎలా చేస్తాడో అతని బాల్యంలోని పరిస్థితులు, వాతావరణం ద్వారా కనిపెట్టవచ్చు. అందుకే పిల్లల సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం కోసం, వారి ప్రతిభలను మెరుగు దిద్దడం కోసం కావాల్సిన సరైన వాతావరణాన్ని కల్పించడానికి పాఠశాల ఏమేం చేయగలదో అన్నీ చేయాలి.

## విభాగం 5

“సైబర్ సెక్యూరిటీ నాయకులుగా మనం ప్రభావవంతమైన సందేశాన్ని సృష్టించాలి. ఎందుకంటే భద్రత ఒక సంస్కృతి. మీరు మీ కార్యకలాపాలను భద్రతా సంస్కృతికి లోబడే జరపాలి. మీరు ఈ భద్రతా సంస్కృతిలో ఒక భాగం కావాలి.”

**శీర్షిక:** సైబర్ భద్రత, రక్షణ

**అభ్యసన లక్ష్యం:** పిల్లల సైబర్ భద్రత, రక్షణలో ఉన్న వివిధ బెదిరింపులను, మన వ్యక్తిగత సమాచారాన్ని రక్షించుకోవాల్సిన అవసరాన్ని గురించి అభ్యాసకులు అర్థం చేసుకుంటారు.

**కీలక పదాలు:** సైబర్ దాడి, ఫిషింగ్ (phishing), విషింగ్ (wishing), మాల్వేర్, (spoofing), స్టాకింగ్ (stalking), హ్యాకింగ్ (hacking)

**పరిచయం:** పిల్లలు ఇంటర్నెట్, ఆన్లైన్ ప్రపంచం గురించి తెలుసుకుంటారు. ఇంటర్నెట్లో విద్య, వినోదం, అన్ని రకాల సమాచారం అందుబాటులో ఉంది. అలాగే ఎంతో మంది చట్ట విరుద్ధమైన, హానికరమైన వ్యక్తులు కూడా ఇంటర్నెట్లో ఉన్నారు. ఒక తప్పు క్లిక్ తో మన సమాచారం అంతా అవాంఛిత వ్యక్తులకు చేరుతుంది. ఈ సమాచారం/డేటా ఆధారంగా మనం బెదిరింపులకు లోను కావచ్చు.


**ప్రధాన విషయం:** సైబర్ భద్రత అంటే సమాచారాన్ని, కమ్యూనికేషన్ టెక్నాలజీని బాధ్యతగా ఉపయోగించడం. ఈ రోజుల్లో పిల్లలు ఎప్పుడూ స్మార్ట్ ఫోన్లు, టాబ్లెట్లు, గేమింగ్ కన్సోల్స్, కంప్యూటర్ల పైనే ఉంటున్నారు. వారు తరచుగా ఇంటర్నెట్ వాడుతున్నందుకు ప్రమాదంలో ఉండే అవకాశం ఎక్కువగా ఉంది. పిల్లల సైబర్ భద్రత ఆందోళన కలిగించే సమస్య. పిల్లల ఆన్లైన్ భద్రతను దెబ్బతీసే ఎన్నో ప్రమాదాలు ఇంటర్నెట్లో ఉన్నాయి. మాల్వేర్, ఫిషర్స్, అశ్లీల వెబ్-సైట్లు డేటా చౌర్యం, హ్యాకింగ్ ప్రయత్నాలు, మోసపూరిత పథకాలు, స్కాములు వీటికి కొన్ని ఉదాహరణలు.

**సైబర్ సేఫ్టీ:** సైబర్ భద్రత అంటే సమాచారాన్ని కమ్యూనికేషన్ టెక్నాలజీని బాధ్యతగా ఉపయోగించడం. సమాచారాన్ని సురక్షితంగా ఉంచడం మాత్రమే కాక ఆ సమాచారాన్ని బాధ్యతగా వాడాలి. ఇంటర్నెట్ మర్యాదలను పాటించాలి.

**సైబర్ సెక్యూరిటీ:** ఎలక్ట్రానిక్ డేటాను నేరపూరితంగా అనధికారికంగా ఉపయోగించడం నుండి రక్షింపబడే స్థితియే సైబర్ సెక్యూరిటీ. ఇది నెట్వర్క్ ఉన్న వాతావరణాలలో సంస్థ లేదా వినియోగదారుల ఆస్తులను రక్షిస్తుంది. భద్రతా ప్రమాదాలు జరగకుండా మేనేజ్ చేస్తుంది.

1. సున్నితమైన (sensitive) డేటాను పబ్లిక్ గా షేర్ చేయడాన్ని నివారించండి.
2. సురక్షిత పాస్వర్డ్ లను సృష్టించండి, పాస్వర్డ్ మేనేజర్ ను ఉపయోగించడాన్ని పరిగణించండి.
3. నమ్మదగని మూలాలు (sources) నుండి లింకులను ఓపెన్ చేయకండి.
4. తాజా (latest) సాఫ్ట్-వేర్ తో డిజిటల్ సిస్టంలను అప్డేట్ చేయండి.

**సైబర్ నేరాలు:** కంప్యూటర్లు, ఇంటర్నెట్ లేదా మొబైల్ టెక్నాలజీ ఉపయోగించడం ద్వారా వ్యక్తులు, కంపెనీలు లేదా సంస్థల పట్ల చేసే నేరాలను సైబర్ నేరాలుగా నిర్వహించవచ్చు. సోషల్ నెట్వర్కింగ్ సైట్లు ఇ-మెయిల్, చాట్ రూములు, వెబ్-సైట్ల వంటి వాటి ప్లాట్-ఫారంలను ఉపయోగించడం ద్వారా సైబర్ నేరగాళ్లు ఈ నేరాలకు పాల్పడవచ్చు.




**గుర్తింపు ముప్పు (identify threats):** ఈ సైబర్ నేరంలో నేరస్థుడు ఒక వ్యక్తి బ్యాంక్ ఖాతా, క్రెడిట్ కార్డులు, డెబిట్ కార్డు, ఇతర సున్నితమైన సమాచారాన్ని యాక్సెస్ చేసి డబ్బును స్వాధీనం చేసుకోవడం లేదా బాధితుని పేరుపై ఆన్లైన్లో వస్తువులను కొనుగోలు చేయడం చేస్తాడు. ఇది బాధితులకి పెద్ద ఆర్థిక నష్టాన్ని కలిగించవచ్చు, బాధితుడి క్రెడిట్ చరిత్రను పాడు చేయవచ్చు.

**సమాచార ముప్పు:** సమాచారాన్ని అనధికారికంగా యాక్సెస్, విధ్వంసం, చేయడం, బహిర్గతం చేయడం, డేటాను సవరించడం. మనకు మాత్రమే రిజర్వ్ చేయబడిన ప్రత్యేక సేవలకు యాక్సెస్ ద్వారా మనపై ప్రతికూల ప్రభావాన్ని చూపగలదు.

**ఆర్థిక ముప్పు:** ఆర్థిక పరంగా సైబర్ నేరమంటే లాభం కోసం చేసే నేరపూరిత కృత్యాల ద్వారా ఆర్థిక లాభం పొందడం, ఈ కృత్యాలలో గుర్తింపు మోసం, ర్యాన్సమ్-వేర్ దాడులు, ఇ-మెయిల్, ఇంటర్నెట్ మోసాలు. మన ఆర్థిక అకౌంటును దొంగిలించడం, క్రెడిట్ కార్డు లేదా ఇతర చెల్లింపు కార్డుల సమాచారాన్ని దొంగిలించడం ఉన్నాయి.

**ఫిషింగ్ (phishing):** ఫిషింగ్ అనేది లాగిన్ క్రెడిన్షియల్స్, క్రెడిట్ కార్డ్ నెంబర్లతో సహా డేటాను దొంగిలించడానికి తరచుగా ఉపయోగించే ఒక రకమైన దాడి. దాడి చేసే వ్యక్తులు ఎంతో నమ్మకస్తులుగా తమ వ్యక్తిగత, ఆర్థిక సమాచారాన్ని పంచుకునేలా చేయడం కోసం టెక్స్ట (text), ఇ-మెయిల్ పంపడం ద్వారా ఫిషింగ్ జరుగుతుంది. ఈ టెక్స్ట (text)ను ఇ-మెయిల్ ద్వారా అందుకున్న వ్యక్తి, ఈ హానికరమైన లింకులు క్లిక్ చేసినట్లయితే మాల్వేర్ install అవుతుంది. దాడి చేసేవారు అటువంటి సున్నితమైన సమాచారాన్ని ఉపయోగించి గుర్తింపును తరచుగా దొంగిలిస్తారు.

**ఫిషింగ్ ను ఎలా నివారించాలి?**

1. వ్యక్తిగత లేదా ఆర్థిక సమాచారం కోసం అడిగే ఏ టెక్స్ట (text), ఇ-మెయిల్ లేదా పాప్ ఆప్ సందేశాలకు ప్రత్యుత్తరం ఇవ్వకుండా విద్యార్థులకు శిక్షణ ఇవ్వాలి.
2. మాల్వేర్: హానికరమైన ఉద్దేశం కలిగిన ఏ రకమైన కంప్యూటర్ సాఫ్ట్-వేర్ అయినా ఒక మాల్వేర్ లేదా హానికర సాఫ్ట్-వేర్ (malicious software) చాలా ఆన్లైన్ బెదిరింపులు కొన్ని రకాల మాల్వేర్ రూపంలో ఉంటాయి. మీ సమ్మతి లేకుండా మీ కంప్యూటర్ నుండి హాని చేసే సమాచారాన్ని దొంగిలించే సాఫ్ట్-వేర్ మాల్వేర్.

**మాల్వేర్ ను ఎలా నివారించాలి?**

1. యాంటీ వైరస్ ఆంటీ స్పై వేర్ (anti spyware) సాఫ్ట్-వేర్ ను install చేయండి.
2. సురక్షిత అథెంటికేషన్ పద్ధతులను ఉపయోగించండి.
3. సాఫ్ట్-వేర్ ను అప్డేట్ చేస్తూ ఉండండి
4. ఇ-మెయిల్ సెక్యూరిటీ స్పామ్ ప్రొటెక్షన్ ను అమలు చేయండి.

**వెబ్సైట్ స్పూఫింగ్ (spoofing):** వెబ్సైట్ స్పూఫింగ్ లో నమ్మకమైన సైట్ ప్రతిరూపంగా రిప్లికాను ఉపయోగించి, సందర్శకులను ఫిషింగ్ సైట్ కు మళ్లిస్తారు. వెబ్సైట్ అసలైన దానిలాగా కనిపించేందుకు చట్టబద్ధమైన లోగోలు, ఫాంట్లు, రంగులు ఉపయోగిస్తారు.

**వెబ్సైట్ స్పూఫింగ్ ను ఎలా నివారించాలి?**

1. యాంటీవైరస్ ను ఉపయోగించండి.
2. Firewall install చేయండి.
3. మీ లాగిన్ కోసం రెండు కారకాలు (z factor) అథెంటికేషన్ ఉపయోగించండి.
4. సురక్షిత బ్రౌజర్ ను ఉపయోగించండి.

**ర్యాన్సమ్-వేర్:** మీ కంప్యూటరును లాక్ చేసి, దాన్ని రిలీజ్ చేయడానికి బెదిరించి (ర్యాన్సమ్) ఏదో విధంగా మూల్యాన్ని రాబట్టడం జరుగుతుంది. ఇందుకు వాడే software ను ర్యాన్సమ్-వేర్ గా పిలువబడుతుంది.

**ర్యాన్సమ్-వేర్ ను ఎలా నివారించాలి?**

1. అసురక్షితమైన లింకులపై ఎప్పుడు క్లిక్ చేయకండి.
2. తెలియని లింకులను వాడకండి.
3. తెలిసిన డౌన్లోడ్ సోర్సులను మాత్రమే ఉపయోగించండి.

**సోషల్ ఇంజనీరింగ్:** సోషల్ ఇంజనీరింగ్ అంటే మనుషులతో సంభాషణ ద్వారా పూర్తి చేసే విస్తృత పరిధి కలిగిన హానికరమైన కార్యకలాపాలు. విశ్వసనీయమైన సమాచారాన్ని బహిర్గతం కోసం, భద్రతను విచ్ఛిన్నం చేయడం కోసం వ్యక్తులను మానసికంగా ఏమారుస్తుంది.

**సోషల్ ఇంజనీరింగ్ ముప్పులు తప్పించుకోవడం ఎలా?**

1. వ్యక్తిగత సమాచారం లేదా పాస్వర్డుల కోసం వచ్చిన ఏ అభ్యర్థనైనా డిలీట్ చేయండి.
2. తెలియని మూలాలు (sources) నుండి సహాయం కోసం వచ్చిన అభ్యర్థనలను తిరస్కరించండి.
3. స్పామ్ ఫిల్టర్లను సెట్ చేసుకోండి.
4. మీ పరికరాలను భద్రపరచండి.

**సైబర్ స్టాకింగ్ (stalking):** ఎలక్ట్రానిక్ లేదా డిజిటల్ మీడియాను ఉదా: సోషల్ మీడియా, ఇ-మెయిల్, ఇన్-స్టంట్ మెసేజింగ్ లేదా గ్రూపులో లేదా ఫోరంలో పోస్ట్ చేసిన మెసేజులు ఉపయోగించి బాధితులను వెంబడించడం లేదా వేధించడం (stalking). ఇది ఒక ఒక సైబర్ నేరం.

**సైబర్ స్టాకింగ్ బెదిరింపులను ఎలా నివారించాలి?**

1. మీ పోస్టులను 'స్నేహితులకు మాత్రమే' పరిమితం చేయండి. ఇందువల్ల మీకు తెలిసినవారే మీ పోస్టులను చూడగలరు.
2. సోషల్ నెట్వర్క్ లు మీ చిరునామా లేదా ఫోన్ నెంబరును పబ్లిక్ గా పోస్ట్ చేయడానికి అనుమతించవద్దు.

**సైబర్ బుల్లీయింగ్:** సోషల్ మీడియాలో ఒకరి గురించి ప్రతికూల, హానికర, తప్పుడు లేదా చెడు కంటెంట్ ను పంపడం, పోస్ట్ చేయడం లేదా షేర్ చేయడం. సైబర్ బుల్లీయింగ్ కిందికి వస్తుంది. ఇందులో ఒక పేరే వ్యక్తికి సోషల్ సర్కిళ్ళలో ఇబ్బంది లేదా అవమానపరిచే వ్యక్తిగత, ప్రైవేట్ సమాచారాన్ని పంచుకోవడం ఉంటుంది.

**సైబర్ బెదిరింపులను ఎలా నివారించాలి?**

1. మీ పిల్లలతో కమ్యూనికేషన్ ఏర్పరచుకోండి.

2. వారి ఆన్లైన్ కార్యకలాపాలను పర్యవేక్షించండి.
3. ప్రైవసీ సెట్టింగ్స్ మేనేజ్ చేయండి. సైట్ అడ్మిన్ లకు రిపోర్ట్ చేయండి.
4. బెదిరింపులకు ఎప్పుడు కూడా దూకుడుగా స్పందించకండి.

## సారాంశం

సైబర్ భద్రత, రక్షణ మన ఆన్లైన్ జీవితంలో ముఖ్యమైన భాగం. దీన్ని చాలా సీరియస్ గా తీసుకోవాలి. మనం ఇంటర్నెట్ ను వీలైనంత సురక్షితంగా ఎలా ఉపయోగించగలమో విద్యార్థులకు నొక్కి చెప్పాలి. మన వ్యక్తిగత సమాచారాన్ని బహిర్గతపరచకుండా మన జ్ఞానాన్ని పెంచుకోవడానికి ఉపయోగించే సాధనంగా ఇంటర్నెట్ ఉండాలి. పిల్లలు ఇంటర్నెట్ వాడేటప్పుడు పర్యవేక్షించాలి. వారిని, వారి ప్రియమైన వారిని సురక్షితంగా ఉంచే కొన్ని నియమాల గురించి బోధించడం అవసరం. పాఠశాల విద్యార్థులందరికీ ఉత్తమ అభ్యాసాల (best practices) గురించి అవగాహన కల్పించాలి. సైబర్ దాడులను ఎలా నిరోధించాలో వారికి demonstrate చేయాలి.

## ముగింపు

అందరు విద్యార్థులు, అధ్యాపకులు సురక్షితంగా, అభ్యాసానికి అనుకూలంగా ఉన్న పాఠశాలలకు వెళ్లి తద్వారా అధిక విజయాలను సాధించే హక్కు కలిగి ఉండడం అవసరమని తెలియజేయడమే ఈ విభాగం ఉద్దేశం. దానితో పాటు పిల్లలకు అవసరమైన ప్రాథమిక భద్రత, భద్రతా చర్యల గురించి సాధారణ అవగాహన ఉండడం కూడా అవసరం. పాఠశాలల్లో పిల్లల భద్రతకు సంబంధించిన అన్ని అంశాలను, సిఫార్సులను ఈ మాడ్యూల్లో అందించడానికి పూర్తి ప్రయత్నం చేసినప్పటికీ కొన్ని పరిస్థితుల్లో ఈ మాడ్యూల్ లో వివరించిన వాటికి మించి కొన్ని అదనపు వ్యూహాలు అవసరమని తప్పక పేర్కొనాలి. పాఠశాలలు పనిచేసే సురక్షితమైన సమాజాన్ని రూపొందించడంలో కేవలం పాఠశాలనే కాక కుటుంబాలు, సమాజం బాధ్యత వహించాలి.

ఈ అధ్యాయంలో స్కూల్ మేనేజ్మెంట్, టీచర్లు, పాఠశాలకు సంబంధించిన ఇతర వ్యక్తులు, సంఘ సభ్యులు, తల్లిదండ్రులు పాఠశాలలో పిల్లల భద్రతకై తీసుకోవాల్సిన మార్గదర్శకాలు, పాత్రలు, చర్యల గురించి చర్చించాము. పిల్లల భద్రత, రక్షణపైనే ప్రధానంగా దృష్టి ఉన్నప్పటికీ పాఠశాలకు సంబంధించి లేదా పాఠశాల రవాణాకు సంబంధించి లేదా పాఠశాల ఏర్పాటు చేసిన పాఠశాల బయటి సందర్శనలకు సంబంధించిన సమస్యల గురించి కూడా నొక్కి చెబుతోంది. పాఠశాల వేళలు/ ప్రాంగణం దాటి పర్యవేక్షించడం సాధ్యం కాదు. కనుక పాఠశాల భద్రతను మోరల్ పోలీసింగ్ అని అర్థం చేసుకోకూడదు.

మొత్తం పాఠశాల భద్రతా విధానం సమర్ధవంతంగా పని చేయడానికి బాధ్యులైన అందరూ భాగస్వాములు చేపట్టవలసిన బాధ్యతలు పోషించవలసిన పాత్రలు కింది విధంగా ఉండాలి.

**మొత్తం పాఠశాల పరిధిలో పాఠశాల పాఠశాల మేనేజ్మెంట్ పాత్ర, బాధ్యతలు**:

1. ఏదైనా అవాంఛనీయ సంఘటనలు ఉదా: శారీరక లేదా లైంగిక హింస, బెదిరింపులు, గాయం జరిగినప్పుడు పాఠశాల యాజమాన్యం సంబంధిత అధికారులకు రిపోర్ట్ చేయాలి. సంఘటనలు పునరావృతం కాకుండా తక్షణమే అవసరమైన దిద్దుబాటు చర్యలు తీసుకోవాలి.
2. పాఠశాలలో శారీరక దండన విధించడాన్ని, పిల్లలపై వేధింపులు, బెదిరింపులను సహించమని ప్రకటించండి.
3. పరిశుభ్రత, పారిశుధ్యతను క్రమం తప్పకుండా (వ్యక్తిగత పాఠశాల పరిశుభ్రత) నిర్వహించడానికి నిబంధనలు/ నియమాలు ఏర్పరచండి.

**పాఠశాల నాయకుల పాత్ర, బాధ్యతలు:**

- ఉదయం అసెంబ్లీని వేదికగా ఉపయోగించి సెషన్ ప్రారంభంలోనే పాఠశాల భద్రతా ప్రణాళికకు సంబంధించి ఉపాధ్యాయులు, విద్యాలందరినీ ఓరియంట్ చేయండి.
- పాఠశాల భద్రతకు సంబంధించిన అంశాలపై చర్చించి తగు నిర్ణయాలు తీసుకునేందుకు టీచర్లతో, పాఠశాల భద్రత కమిటీ సభ్యులతో క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించండి.
- పాఠశాల భద్రత, విపత్తు సమయంలో నిష్క్రమణ చేయించే ప్రణాళిక పాఠశాలలో ముఖ్య ప్రదేశాల్లో ప్రదర్శించండి.
- పిల్లల్లో ఒత్తిడి, ఆందోళనలు తగ్గించడానికి వారికి ప్రత్యేకతలు, వారి బలాలు, వారి కోపింగ్ (ఎదుర్కోవడానికి) వ్యూహాలు, వైఖరులు, విలువలు, విద్యా విషయక అంశాల పట్ల తల్లిదండ్రులకు, టీచర్లకు అవగాహన కల్పించడం. అలాగే PTMలలో పిల్లలు-తల్లిదండ్రులు-టీచర్లు మాట్లాడాలే చేయడం.
- తరగతిగదులు క్యాంటీన్లు/ ప్రయోగశాలలు/ గ్రంథాలయాలతో సహా మొత్తం పాఠశాల ప్రాంగణంలో ముఖ్యంగా వాష్ రూములు, తాగునీటి ప్రాంతాల్లో పారిశుధ్యాన్ని, పరిశుభ్రతను ప్రతి రోజు పర్యవేక్షించాలి.

**ఉపాధ్యాయుల పాత్ర, బాధ్యతలు:**

- భద్రత, రక్షణ వైపు విద్యార్థులకు అవగాహన, ప్రిన్సిపాల్ కి మద్దతునివ్వడం.
- పిల్లల భద్రతకు మద్దతునిచ్చే తరగతిగది నిబంధనలు, ప్రమాణాలను ఏర్పరచడంలో కూడా ఉపాధ్యాయులు సాయం చేయాలి.
- భద్రమైన తరగతిగది వాతావరణాన్ని నిర్ధారించే ఆరోగ్యకరమైన తరగతిగది నియమాలు, ప్రవర్తనను విద్యార్థులు సహకారంతో రూపొందించండి.

- విద్యార్థుల్లో అసాధారణ ప్రవర్తనలు, ఒత్తిడి లేదా డిప్రెషన్ సంకేతాలను అప్రమత్తంగా పరిశీలించండి. వాటి గురించి తల్లిదండ్రులకు సమాచారం అందించి వారితో చర్చించండి.
- పిల్లలలో నమ్మకాన్ని, ఆత్మవిశ్వాసాన్ని, ఆత్మాభిమానాన్ని పెంపొందించేందుకు పిల్లల బలాల గురించి కేవలం తరగతులలోనే కాక PTMలలో కూడా ప్రత్యేకించి చెప్పండి.

**తల్లిదండ్రుల పాత్ర, బాధ్యతలు:**

- పిల్లలు మీతో మొహమాటం/ భయం లేకుండా మాట్లాడేలా వారితో స్నేహపూరిత సంబంధాన్ని ఏర్పరచుకోండి
- పాఠశాలతో సహకరించేందుకు పాఠశాలలతో సంబంధం ఏర్పరచుకొని పాఠశాల కార్యకలాపాలలో పాల్గొనండి.
- PTM, PTA సమావేశాలకు క్రమం తప్పకుండా హాజరుకండి.

**విద్యార్థుల పాత్ర, బాధ్యతలు:**

- పాఠశాల ప్రిన్సిపాల్, టీచర్లు జారీ చేసే భద్రతా మార్గదర్శకాలను తప్పకుండా ప్రతి ఒక్కరూ అనుసరించండి.
- శారీరకంగా చురుకుగా ఉండండి.
- అవసరమైనప్పుడు ఉపాధ్యాయులు/ కౌన్సిలర్లు/ తల్లిదండ్రుల నుండి మద్దతు పొందేందుకు వెనుకాడకూడదు.

## మదింపు

**కింది ప్రశ్నలకు జవాబులివ్వండి.**

1. కింది వాటిలో ఏది భౌతిక భద్రత, పాఠశాల భద్రత పరిధిలోకి రాదు ( )

   ఎ) పాఠశాలలో సీసీటీవీ కెమెరా నమకూర్చడం

   బి) పాఠశాలకు సరైన సరిహద్దు గోడ ఉండడం

   సి) అమ్మాయిలకు, అబ్బాయిలకు వేరువేరు మరుగుదొడ్లు ఉండడం

   డి) పరీక్షల ఒత్తిడిని తగ్గించడానికి విద్యార్థులకు కౌన్సిలింగ్ సెషన్లు నిర్వహించడం

2. పాఠశాల విద్యార్థుల వ్యక్తిగత భద్రత నిర్ధారించడానికి ఏం చేయాలి? ( )

   ఎ) అపరిచితులతో మాట్లాడడం మానేయండి, మీ వ్యక్తిగత సమాచారాన్ని ఎవరితో పంచుకోకండి

   బి) ఆవేశాన్ని నియంత్రించే పద్ధతులను అనుసరించండి

   సి) ఒత్తిడికి గురైనప్పుడు విశ్రాంతి తీసుకోండి

   డి) ఫోనులో ఎక్కువ సమయం గడపడం మానేయండి

3. 'నేను అన్ని పరిస్థితుల్లో స్థిరంగా సంతుల్యంగా ఉంటాను.' ఈ వాక్యం దిగువ వాటిలో దేన్ని సూచిస్తుంది? ( )

ఎ) భావప్రసరణ (కమ్యూనికేషన్) బి) నిర్ణయం తీసుకోవడం

సి) భావోద్వేగ స్థిరత్వం డి) వివాదాలు పరిష్కరించడం

4. ఒకానొక సంఘంలో ఆడపిల్లల నమోదు తక్కువగా ఉంది. ఎందుకంటే ఆ సంఘం వారు ఆడపిల్లలను చదివించడంలో ఆసక్తిగా లేరు, కనుక వారిని బడికి పంపరు. ఈ వాక్యం దేనిని సూచిస్తుంది?

ఎ) వివక్ష

బి) న్యూనత భావం (inferiority complex)

సి) పక్షపాతం

డి) లింగ అసమానత

5. పాఠశాలల్లో సైబర్ భద్రతను ఎలా మెరుగుపరచాలి?

ఎ) పాఠశాల వర్క్ సెషన్ లో యాంటీ వైరస్, anti-spyware software install చేయడం

బి) ఆరోగ్యకరమైన సంబంధాలను అభివృద్ధి చేయడం, ఒకరినొకరు ప్రేరేపించుకోవడం

సి) సులువుగా యాక్సెస్ చేయగల వేస్ట్ డిస్పోజల్ యూనిట్లను అందజేయడం

డి) కమ్యూనికేషన్ నైపుణ్యాలను అభివృద్ధి చేయడం

## రిఫరెన్సులు


1. Kupchik A. Homeroom Security: School Discipline in an Age of Fear. New York, NY: New York University Press; 2010
2. Noguera PA. Finding safety where we least expect it: the role of social capital in preventing school violence; 2001
3. Arum R. Judging School Discipline: The Crisis of Moral Authority. Cambridge, MA: Harvard University Press; 2005.
4. Roja, M. P., Sasikumar, N., & Fatima, M. P. (2013). A Study on Emotional Maturity and Self-Concept at Higher Secondary Level. Research in Psychology and Behavioral Sciences, 81-83.
5. Manual on safety and security of children in schools, - National Commission for Protection of Child Rights (NCPCR)
6. A handbook for Adolescents/students on cyber safety - MHA
7. Commission for Protection of Child Rights (CPCR) Act, 2005; Right of Children To Free and Compulsory Education (RTE) Act, 2009; Protection of Children Against Sexual Offences (POCSO) Act 2012; Juvenile Justice (Care and Protection of Children) (JJ) Act, 2015
8. Guidelines on Food Safety & Hygiene for School level kitchens under Mid-Day Meal Scheme- MHRD
9. Guidelines on School Safety and Security, Department of School Education and Literacy, Ministry of Education
10. National Educational Policy 2020, MHRD, Govt. of India.